అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శనివారం 13 డిసెంబర్ 2025 పేజీలు : 04

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

ఎపి ఎన్.జి.జి.ఓ. అధ్యక్షులు నరసింహులు

అధ్యక్షులు నరసింహులు

హిందూపురం డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక వర్గాల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ గెజిటెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హిందూపురం తాలూకా అధ్యక్షులు బోయ నర్సింహులు పేర్కొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా మూడుమార్లు ఏకగ్రీవంగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన నరసింహులు విలక్షణమైన వ్యక్తిత్వంతో అంచెలు అంచెలుగా యూనియన్ నాయకునిగా ఎదిగారు. ఏ స్థాయి ఉద్యోగి అయినా మరి ఎవరైనా కూడా సమస్య ఉందని తన వద్దకు వస్తే వాటి పరిష్కారానికి కృషి చేసేంతవరకు విశ్రమించడు అని పేరొందారు. కనగానపల్లి మండలం మద్దెల చెరువు గ్రామానికి చెందిన పి.మాధమ్మ, ముత్యాలప్ప దంపతులకు 1969 జులై 1న జన్మించిన నరసింహులు ప్రాథమిక విద్య స్వగ్రామంలో, పేరూరు డ్యామ్ లో ప్రాథమికోన్నత, పీజీ వరకు ఎస్కే యూనివర్సిటీ దూరవిద్య అభ్యసించారు. 1991 లో ప్రభుత్వ ఉద్యోగం పొంది అప్పటి ఏపీ ఎన్జీవో సభ్యునిగా చేరారు. తాలూకా ఈసీ సభ్యుడిగా, కోశాధికారి, అసోసియేట్ ప్రెసిడెంట్ గా సేవలందించి 2020 సంవత్సరంలో హిందూపురం తాలూకా అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తదుపరి 2023లో రెండవసారి అధ్యక్షులుగా విజయం సాధించారు. హిందూపురంలో శిథిలవస్థకు చేరుకున్న ఏపీ ఎన్ జి జి ఓ కార్యాలయ భవనాన్ని రూ. 4.5 లక్షల వ్యయంతో ఆధునికరించి కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది వసతి సౌకర్యాలను కల్పించారు. 2023 లో రివర్స్ పి ఆర్ సి చేసిన సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల అందరిని మమేకం చేసి ఉద్యమాలు చేయడమే కాకుండా విజయవాడలో జరిగిన పోరాటంలో తాలూకా నుంచి విజయవంతం చేసేందుకు తీవ్రంగా కృషి చేశారు. కాగా యూనియన్ అధ్యక్షునిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం నరసింహులు మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు కూడా మూడు డిఏలు పెండింగ్ ఉన్నాయని, నాలుగున్నర ఏళ్ల పిఆర్సి బకాయలు సాధించేందుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వం నేతృత్వంలో పనిచేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రమణ నేతృత్వంలో వారి ఆదేశాల మేరకు అసోసియేషన్ సభ్యులందరి సహకారంతో పనిచేస్తానని అన్నారు. మరోవైపు హిందూపురంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను త్వరలో కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గంలో రూ.8 కోట్లతో బీటీ రోడ్లను అభివృద్ధి చేయండి

-అదేశించిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ -పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధికారులతో సమీక్ష

ప్రజా దర్బార్‌లో సమస్యలను తెలుసుకొంటున్న మంత్రి పయ్యావుల కేశవ్ , పంచాయతీరాజ్ అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, డిసెంబరు 12 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలో సాస్కీ నిధులు 8 కోట్ల రూపాయలతో 58.51 కిలోమీటర్ల బీటీ రోడ్లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని రాంనగర్‌లోగల తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా సాస్కీ నిధులు 85 కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. రోడ్ల అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతగా జరుగాలని సూచించారు.

ప్రజా దర్బార్‌కు విశేష స్పందన :

జిల్లా కేంద్రం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం మధ్యాన్నం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి మంత్రికు అర్జీలు సమర్పించి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని సమస్యలను వేగవంతంగా పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మంత్రిను కలిసిన గ్రంథాలయ సంస్థ చైర్మెన్ :

అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గా నూతనంగా నియమితులైన వడ్డె వెంకట్ శుక్రవారం రాత్రి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కలిసారు. రాంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రిను మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డె వెంకట్ మంత్రికు పుష్పగుచ్చం అందించి షాలువాకప్పి సన్మానించారు. గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గా అవకాశం కల్పించినందుకుగాను కృతజ్ఞతలు తెలియజేశారు.

భారత శక్తిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి వాజ్‌పేయి

- విగ్రహావిష్కరణలో నేతలు


వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు

అనంతపురం సిటీ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

భారతశక్తిని ప్రపంచానికిచాటిన మహోన్నతవ్యక్తి అటల్ బిహారి వాజ్‌పేయి అని వక్తలు కొనియాడారు. భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని నగరంలోని గుత్తిరోడ్డులో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్రఅధ్యక్షులు మాధవ్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, సురేంద్రబాబు, గుమ్మనూరు జయరామ్ తదితరులు పాల్గొన్నారు. తొలుత బైక్‌ర్యాలీగా బిజెపినేతలు విగ్రహావిష్కరణ ప్రాంగణానికి చేరుకున్నారు. విగ్రహావిష్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్‌పేయి సారధ్యంలో పోక్రాన్ అణు పరీక్షలను నిర్వహించి ప్రపంచ దేశాలకు భారత్ ఆయుధ శక్తిని చాటారన్నారు. తాను నమ్మిన సిద్దాంతాన్ని చివరి వరకు కొనసాగించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో ప్రధాన పదవి వదులుకున్న తిరిగి ప్రజా మద్దతుతో ప్రధాని పీఠాన్ని అధిరోహించారన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాల సమస్యలను స్పృషించిన వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. గ్రామీణ ఉపాధిహామీ, గ్రామీణ రోజ్‌ఘర్‌యోజన, ఉచిత నిర్బంధ విద్య వంటి పథకాలతో గ్రామీణ అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. రైతుల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలను చేపట్టారని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం మార్గంలో మోదీజీ నాయకత్వంలో నేడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ప్రపంచ మంతా భారత్‌వైపు చూస్తోందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ మాట్లాడుతూ.. ఇతర దేశాల దురాక్రమణలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, భారతదేశం బలపడేందుకు వాజ్‌పేయి అనేక సంస్కరణలను, చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి విలువలు కలిగిన నేతగా అంచెలంచెలుగా ఎదిగి ప్రపంచం గర్వించ దగ్గ నాయకుడిగా వాజ్‌పేయి చరిత్రలో


రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్, అహుడా చైర్మన్ టిసి వరుణ్, బిజెపి సెల్స్ రాష్ట్ర కన్వీనర్ చిరంజీవిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, గుడిసె దేవానంద్, రాష్ట్రప్రధాన కార్యదర్శిలు దయాకర్‌రెడ్డి, రమేష్‌నాయుడు, రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి సీనియర్‌నేత విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు అశోక్‌రెడ్డి, ఆంజినేయులు, శ్రీదేవి, నాయకులు అంకాల్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మహ్మద్ రఫి, కిరణ్‌గౌడ్, రత్నమయ్యలతోపాటు పెద్ద ఎత్తున పార్టీ నేతలు పాల్గొన్నారు.

త్వరలో టిడిపి జిల్లా కమిటీ నియామకాలు

- ఎమ్మెల్యేలకే పార్టీ పగ్గాలు - శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా ఎంఎస్.రాజు - అనంతపురం జిల్లా అధ్యక్షులుగా కాలవ శ్రీనివాసులు..?

అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా ఇంకా బలోపేతం చేసేందుకు జిల్లా కమిటీలను త్వరలో ప్రకటించేందుకు టిడిపి అధిష్టాన వర్గం సన్నాహాలు చేస్తోంది. కూర్పులు, చేర్పులతో జిల్లా కమిటీ బాధ్యతలను సమర్థవంతమైన నాయకత్వానికి అందించేందుకు ఆ పార్టీ ముఖ్యులు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షునిగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు పగ్గాలు అప్పగిస్తున్నారు. పగ్గాలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎంఎస్.రాజు పేరు దాదాపు ఖరారైనట్లేనని పార్టీ వర్గాల బోగట్ట. యువకుడు, ఉత్సాహ వంతుడైన ఎంఎస్.రాజుకు పార్టీ జిల్లా బాధ్యతలు అప్పగించడం ద్వారా ఒకవైపు జిల్లాఎమ్మెల్యేలు, ఇతర నేతలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలతో మమేకమై పార్టీని, పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాడన్న అభిప్రాయం పార్టీ నాయకత్వంలో ఉన్నట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్ష పదవికి ఇప్పటివరకు అధ్యక్షునిగా ఉన్న అంజినప్ప మరికొందరి పేర్లు పరిశీలనకు వచ్చినప్పటికీ ఎంఎస్.రాజు పేరునే ఖరారు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో హిందూపురం శాసన సభ్యులు సినీ నటుడు బాలకృష్ణ పార్టీ అధిష్టాన వర్గానికి అంజినప్పను మళ్లీ కొనసాగించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. అయినప్పటికీ అన్ని కోణాల్లో పరిశీలించి ఎంఎస్.రాజు పేరును పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక

రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఫైల్ ఫోటో

మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ఫైల్‌ఫోటో

అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులుగా సీనియర్ నేత, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులుకు అప్పగించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పార్టీ రాష్ట్ర శాఖ ముఖ్యులు కాలవ శ్రీనివాసులు పేరునే పార్టీ అధినేత వద్ద ప్రతిపాదించినట్లు సమాచారం. గతంలో పార్లమెంట్ సభ్యునిగా పని చేయడం, టిడిపి జిల్లా అధ్యక్షునిగా, పొలిట్‌బ్యూరో సభ్యులు, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం తదితర కారణాల వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో కాలవ శ్రీనివాసులుకు పార్టీ బాధ్యతలు అప్పగించాలని పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే అనంతపురం జిల్లా అధ్యక్ష పదవి విషయంలో ఇంకా ఫైనల్‌గా ఓ నిర్ణయానికి రాలేదని మొదటి పేరు మాత్రం కాలవ శ్రీనివాసులు పేరు బలంగా వినిపిస్తోందని టిడిపి వర్గాల బోగట్ట. ఇదే సమయంలో కమ్మ సామాజిక వర్గానికి చెంది, పార్టీ కోసం ఎంతో సేవలు అందించిన కొందరు నాయకులు పేర్లు కూడా పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పరిశీలిస్తున్నట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా అనంతపురం మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ నరసనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, టిడిపి జిల్లా నాయకులు రామ్మోహన్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. గడ్డం సుబ్రహ్మణ్యం ఎన్నోఏళ్లుగా పార్టీలో ఉన్నారు. దివంగత నేత నందమూరి తారక రామారావు పార్టీఆవిర్భావం నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా క్రియాశీలకంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాడు. ప్రస్తుతం పార్టీ అధ్యక్ష పదవికి గడ్డం సుబ్రహ్మణ్యం ఉన్నారు. అదే విధంగా శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యునిగా, టిడిపి తరుపున గతంలో నరసానాయుడు కీలకంగా పని చేశారు. గత ఎన్నికల్లో పార్టీ పరిశీలకునిగా వివిధ ప్రాంతాల్లో పని చేసి పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారు. అదే విధంగా నార్పల మండలానికి చెందిన రామ్మోహన్‌చౌదరి ఎన్నో ఏళ్లుగా పార్టీలో క్రియాశీలంకంగా ఉంటూ ఒకవైపు రైతు సమస్యలపై పోరాడుతూ మరోవైపు పార్టీ బలోపేతం కోసం కృషిచేస్తూవచ్చాడు. గత ఎన్నికల్లో ఎంపి అంబికా లక్ష్మీనారాయణ విజయవం కోసం అన్నిప్రాంతాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలో అనంతపురంజిల్లా టిడిపి అధ్యక్షులుగా కాలవ శ్రీనివాసులు పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ నరసనాయుడు, రామ్మోహన్‌చౌదరి, గడ్డం సుబ్రహ్మణ్యం పేర్లు కూడా పార్టీ అధిష్టానం వద్ద పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబునాయు డు, ఇతర పార్టీ ముఖ్యులు త్వరలో వేసే జిల్లా కమిటీల కూర్పు చేర్పులు ఎలా ఉంటాయో అన్నది పార్టీలో ఆసక్తి కరంగా చర్చ సాగుతోంది. టిడిపి జిల్లా అధ్యక్ష పదవితోపాటు ప్రధాన కార్యదర్శి పదవులు కూడా కీలకంగా ఉండటంతో ఆ పదవులు ఎవరికి దక్కుతాయన్నది వేచి చూడాలి.

జిల్లా కలెక్టర్ వస్తేనే మా బాధ చెబుతాము

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థినుల వాదన -విచారణ అధికారికి తేల్చి చెప్పిన విద్యార్థినీలు- అనేక మలుపులు తిరుగుతున్న ఘటన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ వసంత పదేపదే అనవసరంగా తిడుతున్నారని బుధవారం ఆత్మహత్యయత్నానికి పాల్పడిన నలుగురు విద్యార్థినీలు జిల్లా కలెక్టర్ వస్తేనే మా బాధ చెబుతామని విచారణ అధికారికి తెల్చి చెప్పారు. జిల్లా కేంద్రంలో గిల్డప్ సర్వీస్ స్కూల్ పక్కన ఉన్న ఎస్సీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్ లో ఇంటర్మీడియట్ చదువుతున్న ముచ్చుకోట గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థినీలు వార్డెన్ పదేపదే తిడుతున్నారని, అంతేకాకుండా మా తల్లిదండ్రులకు కూడా ఫిర్యాదు చేస్తున్నారని మనస్థాపన చెందారు. దీంతో ఆ నలుగురు విద్యార్థినీలు బుధవారం సూపర్ వాస్ మిల్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. అదే రోజే కడుపు నొప్పిస్తుందని ఎవరికి తెలియకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు మరుసటి రోజు రావాలని చెప్పి పంపించారు. గురువారం ఉదయము కళాశాలకు వెళ్లారు. అప్పుడు ఒక విద్యార్థినీ తండ్రి వచ్చి మా అమ్మకు ఆరోగ్యం బాగాలేదని, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని, నలుగురు విద్యార్థినీలను పంపించాలని ప్రిన్సిపాల్ ను అడగడం జరిగింది. అయితే అందుకు ప్రిన్సిపాల్ నిరాకరించారు. అప్పుడు ఆ విద్యార్థినీలు తాము బుధవారం సూపర్ వాస్ మే ల్ తాగామని, ఆస్పత్రిలో చూపించుకున్నామని, డాక్టర్లు మరుసటి రోజు రావాలని చెప్పారని చెప్పడంతో ప్రిన్సిపల్ షాక్ అయ్యారు. అప్పుడు వెంటనే ఆ తండ్రితో లెటర్ రాయించుకొని... ఒక లెక్చరర్ ను వెంటపెట్టి ఆసుపత్రికి పంపించారు. అప్పుడు ఈ విషయం బయటకు వచ్చింది. ఈ విషయం జిల్లా కలెక్టర్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించారు. విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడే వరకు అక్కడే ఉండి పర్యవేక్షించాలని సోషల్ వెల్ఫేర్ ఇన్చార్జి డీడీ శ్రీనివాసరావు ను ఆదేశించారు. దీంతో గురువారం ఉదయం నుండి అధికారులు, వార్డెన్ అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. దీనిపైన సమగ్ర విచారణ చేసి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్, డైరెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో సోషల్ వెల్ఫేర్ ఇంచార్జి డిడి శుక్రవారం విద్యార్థినీలను విచారణ చేయగా.... జిల్లా కలెక్టర్ వస్తేనే మా బాధ చెబుతామని, మీకు చెప్పమని కరాఖండగా చెప్పడంతో అధికారులకు దిక్కుతోచడం లేదు. అయితే కే ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఒక విద్యార్థినిని కొట్టడంతో ఆ విద్యార్థిని పిలిపించి విచారణ చేసి రాతపూర్వకంగా రాయించుకున్నారు. మిగిలిన నలుగురు విద్యార్థినీలు జిల్లా కలెక్టర్ వస్తేనే మా బాధ చెబుతామని చెప్పిన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని సోషల్ వెల్ఫేర్ ఇంచార్జ్ డిడి తెలిపారు. ఆ నలుగురు విద్యార్థినీలను తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా కె ఎస్ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఈ ఘటన పలు మలుపులు తిరుగుతుంది. ఈ ఘటన ఇంకా ఎలాంటి మలుపు తిరుగుతుందో అని అధికారులు టెన్షన్ పడుతున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నది ఆ శాఖలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఆరవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ యోగాసనా చాంపియన్‌షిప్ 2025-26 ఘన ప్రారంభం

- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి చిన్నారులు రాక - ముఖ్యఅతిథిగా పల్లె వెంకటకృష్ణ కిషోర్ రాక

రాష్ట్రస్థాయి యోగాసనా స్పోర్ట్స్ కార్యక్రమంలో మాట్లాడుతున్న పల్లె వెంకట కృష్ణ కిషోర్ , సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యోగాసనా స్పోర్ట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక

అనంతపురం, డిసెంబర్ 12, (ప్రభాతవార్త బ్యూరో)

యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 12 నుండి 14 వరకు అనంతపురం శివారులోని ఆలమూరు రోడ్‌లోని పీవీకేకే ఇంజనీరింగ్ కాలేజ్ ప్రాంగణంలో 6వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ యోగాసనా చాంపియన్‌షిప్ 2025-26 కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆఫ్ యోగాసనా స్పోర్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు రాధిక ,జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి , శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ ,ఇతర పలువురు ప్రముఖులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట్ కృష్ణ కిషోర్ మాట్లాడుతూ"మన యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే యోగాసనం మహత్తరమైన మార్గం. శారీరక ఆరోగ్యంతో పాటు, దృఢ సంకల్పం, ఏకాగ్రత, మనశ్శాంతి ఇవన్నీ యోగానే ఇస్తుంది. ఇలాంటి రాష్ట్ర స్థాయి కార్యక్రమం మా పీవీకేకే ఐటీ క్యాంపస్‌లో జరగడం మా అదృష్టం. యోగా కార్యక్రమం నేటి రాష్ట్ర యువతకు గొప్ప వేదిక" అని తెలిపారు. నేర్చుకున్న యోగాసన ను ప్రతి ఒక్కరూ 10 మందికి చొప్పున నేర్పించాలని, మన చుట్టుపక్కల వారిని ఈ దారిలో పైనుంచి ఎలా చూడాలని చెప్పారు. మా విద్యాసంస్థల్లో కూడా యోగాశన స్పోర్ట్స్ ను ప్రోత్సహిస్తామని పల్లె వెంకటకృష్ణ కిషోర్ తెలిపారు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యోగాసనా స్పోర్ట్స్ రాష్ట్ర అధ్యక్షులు రాధిక సమావేశంలో మాట్లాడుతూ "ఆంధ్ర ప్రదేశ్‌లో యోగాసన క్రీడను గ్రామ గ్రామానికీ చేర్చడమే మా లక్ష్యం. చిన్నారి విద్యార్థుల్లోనే ఆరోగ్యపు అలవాట్లు పెంపొందించాలంటే ఇలాంటి సబ్ జూనియర్ పోటీలు ఎంతో అవసరం. యోగాసనం కేవలం కళ మాత్రమే కాదు ఇది అంతర్జాతీయస్థాయిలో భవిష్యత్తు ఉన్న స్పోర్ట్. సరైన ప్రోత్సాహం లభిస్తే మన రాష్ట్ర పిల్లలు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో, ఒలింపిక్స్ వేదికపై కూడా మెరిసే అవకాశం ఉంది" రాధిక అని తెలిపారు . అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యోగాసనా స్పోర్ట్స్ అనంతపురం జిల్లా మిగతా 4 లో...

ప్రతిభకు వికలత్వం అడ్డురాదు

- సకలాంగులకు ధీటుగా రాణిస్తున్న విభిన్న ప్రతిభావంతులు - పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు సముచిత స్థానం - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి
- సిఎస్ఆర్ నిధులతో పరికరాలు అందిస్తాం -జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రతిభకు వికలత్వం అడ్డుకాదని, సకలాంగులతో పాటు దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభ కనబరుస్తున్నారని, నేడు ప్రపంచవ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన క్రీడల్లో రాణించి ఖ్యాతి సంపాదిస్తున్నారని అందుకు ఉదాహరణ ఈ మధ్య అంధుల మహిళల క్రికెట్ ఛాంపియన్ గా భారత్ జట్టు నిలిచిందని ఆ జట్టుకు నాయకత్వం వహించిన మన ప్రాంతానికి చెందిన దీపికానే ఉదాహరణ అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలియజేశారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం-2025ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ను దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన గణేశ్ సర్కిల్‌లోని సాయి ఆరామం హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణస్వామి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి ప్రధాన అతిథులుగా హాజరై దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ పై వివరించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వికలత్వంఅనేది శరీరానికే తప్ప మేధస్సుకు కాదన్నారు. అదేవిధంగా భౌతిక శాస్త్రంలో స్టీఫెన్ విలియం హాకింగ్, సుధా చంద్రన్, శేఖర్ నాయక్, టీ.సీ.దీపికా లాంటి ఎంతోమంది శాస్త్రవేత్తలుగా క్రీడాకారులుగా సినీ గాయకులుగా నాట్య కళాకారులుగా వివిధ రంగాల్లో రాణించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో 3000ల రూపాయలు ఉన్న పింఛన్‌ను రెండింతలు పెంచి రూ.6వేలు అందిస్తున్నారని గుర్తు చేశారు. దేశంలో అత్యధిక పెన్షన్ అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు సముచిత స్థానం కల్పించే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. అంతేకాకుండా మహిళలకు ఇచ్చిన విధంగానే దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ

రబీ సీజన్ వేరుశనగ విత్తనాల పంపిణీ

కంబదూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

వేరుశనగ విత్తనాను రైతులకు పంపిణీ చేస్తున్న దృశ్యం

కంబదూరు మండల కేంద్రం లోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం నందు శుక్రవారం రబీ సీజన్ సబ్సిడీ వేరు శనగ విత్తనాలను ఏవో మహేష్ తో కలిసి టీడీపీ నాయకులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలానికి 6,500 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కేటాయించినట్లు తెలియజేశారు. క్వింటాల ధర రూ.9,200 ఉండగా , ప్రభుత్వం నలభై శాతం సబ్సిడీతో క్వింటాలు 5,520 రూపాయలకు వేరుశనగ విత్తనాలను రైతులకు అందిస్తున్నట్లు వెల్లడించారు. కావున రబీ సీజన్ లో వేరుశనగ పంటను సాగు చేసుకునే రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపీ నాయకులు మాజీ ఎంపీపీ దండా వెంకటేషులు, మండల కన్వీనర్ శివన్న, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మార్కెట్ డైరెక్టర్ బాగేపల్లి రాజు , మల్లేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త హనుమంత రాయుడు, మారుతి , తదితర వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జోనల్ లెవెల్ జూడో లీగ్ పోటీలు

బెలుగుప్ప, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పోటీలలో గెలుపొందిన విజేతలు

వెంకటాద్రి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళ్యాణ దుర్గం జోనల్ లెవెల్ జూడో లీగ్ పోటీలు 11వ తేదీ గురు వారం అట్టహాసం గా జరిగాయి. ఈ పోటీలలో కళ్యాణదుర్గం జోన్‌లోని వివిధ పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో వెంకటాద్రిపల్లి పాఠశాల బాలుర విభాగంలో 8 గోల్డ్ మెడల్స్‌తో ఛాంపియన్ షిప్ సాధించారు. అలాగే బాలికల విభాగంలో ఎర్రగుంట బాలికలు చాంపియన్షిప్ సాధించారు. వెంకటదరిపల్లి జట్టు బాలురు 8 స్వర్ణాలు బాలికలు రెండు స్వర్ణాలుతో ఘనవిజయం సాధించారు. వీరికి మెడల్స్‌ను, ఛాంపియన్ ట్రోఫీస్‌ను వేంకటాద్రి పల్లి గ్రామ నాయకులు సునీల్, శ్యామ్ తెలుగుదేశం నాయకులు పయ్యావుల సీనప్ప పేరుమీద స్పాన్సర్‌చేయడంజరిగింది. ఈపోటీలలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శ్రీమతి లక్ష్మి శిరీష, ఉపాధ్యాయులు వివేకానంద, రామకృష్ణ, నాయుడు, వెంకటేశ్వర్లు, పీడీలు, రాఘవేంద్ర, శ్రీనివాస్, కోట ప.శిరీష పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి గుడిలో తులాభారం

కనేకల్లు డిసెంబర్ 12 ప్రభాతవార్త

తులాభారం చేస్తున్న సర్వశెట్టి ఫ్యామిలీ

కనేకల్లు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు భక్తులు సర్వశెట్టి అరుణమ్మ రమేష్ దంపతుల కుమారుడు సాయి చరణ్ మ్రొక్కుబడి మేరకు శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో తులా భారం చేయించి మొక్కుబడి తీర్చుకున్నారు. గత సంవత్సరం సర్వశెట్టి సాయి చరణ్ తమ పనులు కావాలని మురుక్కుకోవడంతో అయ్యప్ప స్వామి కరుణించి మంచి చేశాడని అందుకుగాను మ్రొక్కు తీర్చుకున్నట్లు తెలిపారు. తన కుమారుడను త్రాసులో కూర్చోబెట్టి తన కుమారుడు ఎంత బరువు ఉన్నాడో అంత తోక బెల్లం మరియు బియ్యం బ్యాళ్లు తులాభారం చేసి దేవాలయానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురు స్వాములు తిమ్మప్ప చిక్కన్న నాగప్ప ప్రకాష్ పూజారి వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కొరకై కౌన్సిల్ తీర్మానం చేయండి

హిందూపురం టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

వినతి పత్రం అందజేస్తున్న జిల్లా సాధన సమితి నాయకులు

హిందూపురం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా చేయడం కోసం హిందూపురం మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేయాలని శుక్రవారం జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ఇందాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. హిందూపురం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడం కోసం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. జిల్లా సాధన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, కార్యదర్శి శంకరయ్య, ఉపాధ్యక్షుడు బాబావలి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు

చిలమత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం హిందూపురం ఎమ్మె ల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం చిలమత్తూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు వీరయ్య, శ్రీనివాసరావు, బాలాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి వినతిపత్రాలు స్వీకరించి వాటిని సంబంధిత అధికారులకు అప్పగించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా దాదాపు 200పైగా అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాస్, ఆయా శాఖల మండల అధికారులు, నాయకులు రంగారెడ్డి, గౌరీశంకర్, లక్ష్మీనరసింహులు, బేకరి గంగాధర్, శ్రీదేవి, అంజనప్ప, నందీష్, విశ్వనాథరెడ్డి, చంద్ర, మంజునాథ్, కృష్ణమూర్తి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిలమత్తూరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలం 33/11 కెవి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ట్రాన్స్‌కో ఏఇ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అన్నీ 11 కెవి ఫీడర్ల పరిధిలో గల రైతులు, పరిశ్రమల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బొమ్మక్క పల్లిలో కార్తీక పండుగకు హాజరైన కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

స్వామి వారిని దర్శించుకుంటున్న కాపు

రాయదుర్గం మండల పరిధిలోని బొమ్మకపల్లి లో జరిగిన కార్తీక మహోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన కాపు రామచంద్రా రెడ్డికి గ్రామ ప్రజలు ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమ స్థలానికి చేరుకున్న వెంటనే కాపు అభిమానులు గజమాలతో సత్కరించారు. స్థానికులు హర్షధ్వానాలు చేశారు. డప్పు వాయిద్యాలు మేళ తాళాలతో గ్రామ ఉత్సవం ఘనంగా జరిగింది. అభిమానులతో మాట్లాడిన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి కార్తీక మాసం భక్తి సేవకు సంకేతమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు శ్రీ కాపు రామచంద్రారెడ్డి శ్రీ బోర్వెల్ నాగిరెడ్డి బిజెపి నాయకులు శ్రీ వన్నూరు స్వామి రాళ్ల తిమ్మా రెడ్డి ఆర్ ఉమేష్ శ్రీనివాస్ రెడ్డి కల్యం సురేష్, శ్రీ వెంకటేష్ రెడ్డి , డిష్ గోవింద్ వన్నూరప్ప , డాక్టర్ మల్లి, కసందుల కుమార్ సురేష్ యాదవ్, వాల్మీకి పవన్ మరియు ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు కాపు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గజమాలతో సత్కరిస్తున్న కాపు అభిమానులు

డీలర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

గుత్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర కమీషన్ సభ్యురాలికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రాష్ట్రవ్యాప్తంగా డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలాదేవికి మండల డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్ల కమీషన్ 100 రూపాయలు నుండి 200కు పెంచాలని, డీలర్లకు గౌరవ వేతనం 7500 రూపాయలు చెల్లించాలని కోరారు. డీలర్లకు ఇన్సూరెన్స్ సౌకర్యాలు వర్తింపజేయాలని, వృద్ధులకు ఇంటి వద్దే రేషన్ పథకం అమలుకు గాను నెలకు 5 వేలు అదనంగా ఇవ్వాలని కోరారు, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో డీలర్లు పాల్గొన్నారు.

అట్టహాసంగా అఖండ 2 చిత్ర ప్రదర్శన వేడుకలు

- ఎమ్మెల్యే ఆదేశాలతో కార్యకర్తల కోసం ఒక షో స్పాన్సర్ చేసిన ధర్మ తేజ - కేక్ కట్ చేసిన ధర్మ తేజ, బాలయ్య అభిమానుల కోలాహలం

కళ్యాణదుర్గం డిసెంబర్ 12 ప్రభాతవార్త

అఖండ2 సినిమా రిలీజ్ సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలో అఖండ2 చిత్ర ప్రదర్శన తొలి రోజు బాలయ్య అభిమానుల ఆధ్వర్యంలో సందడిగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి యువ నేత ధర్మ తేజ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిత్ర ప్రదర్శన ప్రారంభ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాలతో ఒక షో కార్యకర్తల కోసం ధర్మతేజ స్పాన్సర్ చేయడంతో బాలయ్య అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర ప్రదర్శన నిర్వాహకులతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుంతకల్లులో యువకుడు దారుణ హత్య

-అంకాలమ్మవీధి మంచినీటి కొళాయి వద్ద ఘటన

-పాత కక్షలతోనే హత్యకు ఒడిగట్టారన్న మృతుడి భార్య

గుంతకల్లు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

భర్త మృతదేహం వద్ద రోధిస్తున్న భార్య పుష్పావతి,కురుబ చంద్రశేఖర్ (ఫైల్‌ఫోటో)

పట్టణంలోని పాత గుంతకల్లు అంకాలమ్మవీధిలో ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గత కొంతకాలంగా రెండు కుటుంబాల మధ్య ఉన్న పాత కక్షలే హత్యకు కారణమని తెలుస్తోంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా వున్నాయి. శుక్రవారం ఉదయం అంకాలమ్మ వీధిలో కురుబ చంద్రశేఖర్ (35) అనే యువకుడు మంచినీటి కొళాయి వద్ద నీళ్లు పడుతుండగా అదే కాలనీకి చెందిన శివకుమార్ అనే యువకుడు కొడవలితో మెడపై నరికి హత్య చేశాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గత కొంతకాలం నుండి శివకుమార్ కుటుంబంతో మాకు గొడవలు ఉన్నాయని మృతుడి భార్య పుష్పావతి తెలిపారు. పాత కక్షలు మనసులో పెట్టుకున్న శివకుమార్ ఉదయం మంచినీటి కొళాయి వద్ద తమతో ఘర్షణకు దిగి తన భర్తను హత్య చేశాడని తెలిపింది. ఇదిలా ఉండగా నిందితుడు శివకుమార్ పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్లిన తెదేప నాయకులు

కనేకల్లు డిసెంబర్ 12 ప్రభాతవార్త

వాజ్పేయి విగ్రహావిష్కరణకు తరలిన తమ్ముళ్లు

అనంతపురం జిల్లాలో గుత్తి రోడ్ లో జరగబోయే మాజీ ప్రధానమంత్రి వాజ్ పాయ్ విగ్రహ ఆవిష్కరణకు కూటమి ధర్మంలో భాగంగా కనేకల్ తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ ఎర్రగుంట వన్నరెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ ఉప్పర సంఘం డైరెక్టర్ ఆనందరాజు చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా టౌన్ అధ్యక్షులు అనిల్ చౌదరి మాజీ కన్వీనర్ సుదర్శన్ వెంకటేష్ చౌదరి నాగప్ప బాయినేని నవీన్ తరలి వెళ్లారు.

స్వామిత్వ రీ-సర్వేను వేగవంతం చేయాలి

- జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి (కలెక్టరేట్), డిసెంబర్ 12, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న జెసి మౌర్య భరద్వాజ్

శ్రీ సత్యసాయి జిల్లా నందు గ్రామాల స్థాయిలో జరుగుతున్న స్వామిత్వ రీ-సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి యజమాన్య హక్కుల కార్డు సమయానికి అందించాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన డీపీఎంసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 153 గ్రామాల్లో జరుగుతున్న స్వామిత్వ రీ-సర్వే పురోగతి, ఎదురైన సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సర్వే గ్రామకంఠ స్థాయిలో ప్రజలకు శాశ్వత యజమాన్య హక్కులు కల్పించే కీలక కార్యక్రమమని, అందులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావుండకూడదన్నారు. కదిరి, పుట్టపర్తి డివిజన్లలో సర్వే ప్రక్రియ వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విలేజ్ సర్వేయర్లు సమన్వయంతో పకడ్బందీగా పనిచేయాలని, అవసరమైతే అదనపు విలేజ్ సర్వేయర్లను కూడా నియమించుకోవచ్చని తెలిపారు. ఇకపై ప్రతి వారానికి ఒకసారి డివిజనల్ స్థాయిలో, ప్రతి రోజూ మండల స్థాయిలో సర్వే పురోగతిని అధికారులు సమీక్షించాలన్నారు. గ్రామ స్థాయిలో స్వామిత్వ రీ-సర్వే కూడా భూ రీ-సర్వేకే సమానమైన ప్రాధాన్యత కలిగిందని, ఏ సమస్య వచ్చినా మండల సర్వేయర్లు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో స్వామిత్వ రీ-సర్వే పనుల ప్రత్యక్ష పరిశీలనమీక్షా సమావేశానికి ముందు జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, జిల్లా పంచాయతీ అధికారి వై.సమత కలిసి కొత్తచెరువు మండలంలోని కే. నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న స్వామిత్వ రీ-సర్వే పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి అవసరమైన సూచనలు కూడా జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వై.సమత, పుట్టపర్తి, పెనుగొండ, కదిరి ఆర్డీవోలు సువర్ణ, ఆనందకుమార్, వీవీఎస్ శర్మ, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 150 డేస్ వందే మాతరం వేడుకలు

రామగిరి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

150 వంద మాతరం వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మన భారత ప్రభుత్వం భారతదేశవ్యాప్తంగా వందేమాతరం వేడుకలు జరుపుకుంటూ ఉంది. ఈ సందర్భంగా రామగిరిలో ఉన్నటువంటి శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాలలో కూడా వందేమాతరం వేడుకలను ప్రతి శుక్రవారం చివరి పీరియడ్ నిర్వహించాలని ఈరోజు వందేమాతరం గీతం ఎందుకు రాయవలసి వచ్చింది బ్రిటిష్ వాళ్ళ మన భారతీయులు తిరగబడి పోరాటం చేయాలని లక్ష్యంగా బంకించంద్ర చటర్జీ రాసినటువంటి గీతమే ఈ వందేమాతరం ఈ గీతం భారతీయుల్లో ఉత్తేజాన్ని, విప్లవాన్ని రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వివో ఆనిమేటర్లకు మార్పు విజన్ బిల్డింగ్ పైఅవగాహన

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమరాపురం డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని డిఆర్డిఏ వెలుగు హేమా మండల సమాఖ్య కార్యాలయం యందు విజన్ బిల్డింగ్ పైన ఎపిఎం ముత్యాలప్ప అధ్వర్యంలో, మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాతమ్మ అధ్యక్షతన విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం నాలుగు రోజులు శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసింది. కార్యక్రమంలో మండల సమాఖ్య ఈసీ మెంబెర్స్ మరియు మండల సమాఖ్య కార్యవర్గం, ఏపీఎం, సీసీలు, యం.ఎస్.ఎ, ఎప్పుడూ. పి.ఓ, ఎ.సి.సి. ఈట్రెనింగ్ ఉద్దేశం మరియు గ్రామస్థాయిలో మహిళా సంఘాల బలోపేతం గురుంచి, మార్పు విజన్ బిల్డింగ్‌పై ఏవిధంగా తయారు చేసుకోవాలి అనే విషయాలపై వివరించారు. నాలుగవరోజు మార్పు విజన్ బిల్డింగ్ కు సంబంధించి అంశాలు మరియు ప్రతి అంశం పై విశ్లేషణ లతో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాతమ్మ, ఎపిఎం ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

కొమరేపల్లి, రామనపల్లి సచివాలయాల భూమి పూజకు ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

- సభను విజయవంతం చేయండి

అగళి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పంచాయితీ రాజ్‌శాఖ ఎన్ఆర్ఇజిఎస్ కింద కొమరేపల్లి పంచాయితీకి, రామణపల్లి పంచాయితీకి కొత్తగా సచివాలయ భవనాలు మంజూరు అయ్యాయి. ఈభవనాల భూమిపూజకార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, పార్లమెంట్ సభ్యులు బికెపార్థసారధి, మంత్రి సవితమ్మలు హాజరు అవుతారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఈ భూమి పూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు కెంచు యాదవ్, శివరాములు, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమం 2:30 నుంచి 3:30 గంటకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర వినియోగదారుల ప్రధాన కార్యదర్శి సురేష్

జాతీయ వినియోగదారుల దినోత్సవం ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం డిసెంబర్ 24 జాతీయ వినియోగదారుల దినోత్సవం గ్రామస్థాయి నుండి నిర్వహించడం ద్వారా వినియోగదారులకు చైతన్యం చేకూరే విధంగా ఉందని తెలియజేశారు. డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్ధ సత్వర పరిష్కారం అన్న ఇతివృత్తంతో ఈ ఏడాది వినియోగదారుల వారోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం, పౌర సరఫరా శాఖ మరియు వినియోగదారుల సంఘాలు కలసి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తామని గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.

కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు వడివడిగా అడుగులు..!

- వారం రోజుల్లోపు స్థలాలు ఖాళీ చేయాలని ఆక్రమణదారులకు అల్టిమేటం - కొలతలు వేయించిన గవిమఠం స్థలాన్ని పరిశీలించిన తహశీల్దార్, ఎంపీడీవో - 4.12 ఎకరాల భూమిలో దాదాపు 2 ఎకరాలు ఆక్రమణలు ఉన్నట్లు గుర్తింపు- గవిమఠం స్థలాల అక్రమణల తొలగింపు నిర్ణయంపై సర్వత్రా హర్షాతిరేకాలు

గవిమఠం పక్కనగల ఆక్రమణలను పరిశీలిస్తున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, డిసెంబరు 12 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో ప్రత్యేక కూరగాయల మార్కెట్ (రైతు బజార్) ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. గవిమఠం పక్కనగల ఖాళీ స్థలంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈక్రమంలోనే శుక్రవారం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

అధికారులతో మాట్లాడుతున్న దుకాణదారులు

మండల సర్వేయర్ ఆర్.డి.రత్నాకర్‌బాబుతో కలిసి ఇదివరకే కొలతలు వేసిన సదరు ఖాళీ స్థలాన్ని మరొకమారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఖాళీ స్థలం మ్యాప్ లేఅవుట్‌లను గవిమఠ సంస్థానం సహాయ కమీషనర్ కార్యాలయ సిబ్బంది నారాయణస్వామి, గోపినాథ్ ద్వారా తెలుసుకొని ఆక్రమణలను పరిశీలించారు. వారం రోజుల్లో ఆక్రమణలను స్వచ్ఛంధంగా తొలగించుకోవాలని లేనిపక్షంలో వాటిని తామే తొలగించాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేశారు. కాగా ప్రస్తుతం ప్రత్యేక కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయనున్న గవిమఠ సంస్థానానికి చెందిన దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధీనంలోగల సర్వే నంబరు 473లోని 4.12 ఎకరాల భూమిలో దాదాపు 2 ఎకరాల వరకు ఆక్రమణకు గురైందని ఇదివరకే తేల్చి వాటిని తొలగించుకోవాలని మఠం అధికారులచే ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పటివరకు ఆక్రమణలు తొలగించుకోవడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో అధికారులు మరోమారు సదరు స్థలాన్ని పరిశీలించి తుది హెచ్చరికలు జారీ చేశారు. కాగా అనేక మంది మఠం ద్వారా కొంత స్థలాన్ని మాత్రమే లీజుకు తీసుకొని అడిగేవారు లేరని ఇష్టారాజ్యంగా ఆక్రమించుకొని షెడ్లు, పక్కా భవనాలు నిర్మించుకున్నట్లు ఇటీవల వేసిన కొలతలతో స్పష్టమైంది. ఉరవకొండలో ప్రత్యేక కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు వేగంగా అడుగులు పడుతుండటం, ఆక్రమణ తొలగింపులకు అధికారులు చర్యలు చేపట్టడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమం

వాజపేయి విగ్రహానికి నివాళులర్పించిన కంబదూరు బిజేపీ నాయకులు

కంబదూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

వాజపేయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన భారత మాజీ ప్రధానీ వాజపేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కంబదూరు బిజేపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు వాజ పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిజేపీ నాయకులు మాట్లాడుతూ వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కావేటి రాము, సీనియర్ నాయకులు చక్రవర్తి, మారెప్ప, మధు,తిమ్మప్ప,తిమ్మారెడ్డి, ఆదినారాయణ, వెంకటేశులు, గోవిందు, అంజి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంలో ఘనంగా న్యాయవాద సదస్సు

సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ జడ్జ్ రమ్య

రాయదుర్గం రూరల్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణ పరిధిలో మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు ఆవరణలో సివిల్ జూనియర్ జడ్జి డివిజన్ రాయదుర్గం లో అడ్వాకసీ మీటింగ్ మరియు న్యాయ వాద సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా సివిల్ జడ్జి రమ్య హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మనం పని చేసే ఉద్యోగం లో మనం ప్రజల దగ్గరికి ప్రతి చిన్న విషయాలు హెల్త్ గురించి ఎలా కేర్ తీసుకొని ఎలా ఉండాలి,ఎలా జాగ్రత్త పడాలి, అనేది అలానే గవర్నమెంట్ అందించే ఉచిత సేవలు ఎక్కువగా ప్రజల దగ

03ATP12_03ATP12.qxd 12-12-2025 PM 11:33 Page 1

మాంటిస్సోరిలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

స్థానిక గుత్తిరోడ్‌లో మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థు లకు రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థుల్లో రహదారి భద్రతపై చైతన్య పెంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కరస్పాండెంట్ సి.సూర్యనారా యణరెడ్డి తెలిపా రు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అనంతపురం జిల్లా మోటర్ వాహనాల ఇన్స్పెక్టర్ జె.సునీల్‌కుమార్ హాజరై విద్యార్థులకు రోడ్ నియమాలు, ట్రాఫిక్ సూచనలు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాల్సిన అవసరం, వేగం నియంత్రణ వంటి కీలక అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.రమాదేవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హలో యువత మేలుకో.. చెడు వ్యసనాల నుంచి నిన్ను నీవు కాపాడుకో

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

నేటి సమజంలో యువత గురించి విద్యార్థి సంఘాలు వారి బంగారు భవిష్యత్తు కొరకు ప్రచారం చేయడం, దానిని అనంతపురం జిల్లా యస్‌పి చాలా గొప్పగా సమాజానికి సందేశమివ్వడంలో మంచి సమ-సమాజ స్థాపనకు పోలీసు శాఖతో మాత్రమే సాధ్యం కాదు, సమాజంలో అందరు పాలు పంచుకుంటేనే అది సాధ్యమవుతుందని చెప్పడం బాగుందని ఎమ్మార్పిఎస్ నాయకులు బిసిఆర్ దాస్, ఎమ్మార్పి హరి గోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. డా.బిఆర్.అంబేద్కర్ చెప్పినట్టు చదువు విజ్ఞానంతో పాటు సత్ప్రవర్తన యువత మెలిగినప్పుడే సంఘంతో మార్పు, డా.బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన సందేశానికి సత్ఫలితం అన్నారు. ఈ కార్యక్రమంలో దబ్బర శ్రీఱాములు, గంగరాజు, సూరి, నరసింహులు, శేఖర్, శివ, రెడ్డప్ప, పెద్దన్న, మాదిగ విద్యార్థి ఫెడరేషన్ శివ, చిరంజీవి, రాము తదితరులు ఉన్నారు.

మినర్వా పాఠశాలలో వింటర్ కార్నివల్ వేడుకలు

వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం అశోక్ నగర్‌లోని మినర్వా పాఠశాలలో శుక్రవారం వింటర్ కార్నివల్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వింటర్ కార్నివల్ అంటే శీతాకాలాన్ని ఆనందంగా జరుపుకునే ప్రత్యేక కార్యక్రమం, అలాగే చలికాలంలో ఆరోగ్యంగా ఉండటానికి దుస్తులు సరిగ్గా ధరించడం, గోరువెచ్చని నీళ్లు తాగడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. చలికి తట్టుకోవడానికి మందపాటి దుస్తులు, టోపీ, సాక్సులు ధరించాలి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి, రోగ నిరోధక శక్తిని పెంచుకోవడానికి విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు తినాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నచిన్న ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. పాఠశాల నిర్వహణ కమిటీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించింది.

లెప్రసీ కాలనీలో అంగవైకల్య నివారణ, పునరావాస శిబిరం నిర్వహణ

శిబిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని గొటుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని లెప్రసీ కాలనీ యందు శుక్రవారం అంగవైకల్య నివారణ పునరావాస శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉషారాణి, డిపి ఎమ్‌ఓఎంపీ, దాస్, హెల్త్ సూపర్వైజర్ రవీంద్ర ఎంఎల్ హెచ్చి కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ.. కుష్టు వ్యాధితో, అంగవైకల్యముతో ఉన్నవారికి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమం ప్రతినెల 12వ తేదీ ప్రభుత్వ, జిల్లా అధికారుల ఆదేశాల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్‌ఎంలు చంద్రకళ, వసుంధర మరియు ఆశావర్కర్లు లెప్రోసీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం

విరాళం అందిస్తున్న వైసిపి యువ నాయకుడు ఆలూరు ఎరిస్వామిరెడ్డి

శింగనమల, డిసెంబర్ 12 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్ల దిన్నె మండలం కనంపల్లి గ్రామ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కొరకు వైఎస్ ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రూ.20వేలు విరాళాన్ని ప్రకటించారు. శుక్రవారం విరాళాన్ని విగ్రహ ఏర్పాటు నిర్వాహకులకు వైసిపి యువ నాయకుడు ఆలూరు ఎరిస్వా మిరెడ్డి అందజేశారు. విరాళాన్ని అందించినందుకు ఆలూరు దంపతులకు, కనంపల్లి గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సి పి గార్లదిన్నె మండల నాయకులు నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండల కన్వీనర్ మారుతినాయుడుకు ఘన సన్మానం

మండల కన్వీనర్ మారుతినాయుడును సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, డిసెంబర్ 12 ప్రభాతవార్త

టిడిపి మండల కన్వీనర్‌గా ఎంపికైన పెరవలి గోరంట్ల మారుతి నాయు డును శుక్రవా రం ఆయన నివాసంలో మాజీ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పి.జలాల పురం ఆదినారాయణ దంపతులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకేను అందించి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచు రాజు, టిడిపి కార్యకర్తలు వెంకట రాముడు, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా నిలుస్తాను

విద్యార్థినులను పరామర్శిస్తున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి

అనంతపురం వైద్యం డిసెంబర్ 12 ప్రభాతవార్త

కె ఎస్ ఆర్ నర్సింగ్ కాలేజ్ హాస్టల్ వార్డెన్ మందలించిందని కలత చెందిన ముచ్చుకోట గ్రామ విద్యార్థినులు సూపర్ వేస్ మాల్ తాగి ఆత్మహత్యకు యప్పించిన విషయాన్ని తెలుసుకున్న తాడి పత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి వారు చికిత్స పొం దుతున్న అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు విచ్చేసి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో చర్చించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఎలాంటి సమస్య ఉన్న తన చెంతకు వచ్చి విన్నవించి సమస్యను తీర్చుకోవాలని సూచించారు ఎట్టి పరిస్థితులలోనూ భవిష్యత్తులో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించ వద్దని వారిని సున్నితంగా మందలించారు హాస్టల్ సిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థుల పట్ల వ్యవహరించాల్సిన తీరు గురించి తెలియజేశారు అనంతరం విద్యార్థులకు ఆర్థిక భరోసాను కల్పించారు

విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి - ఎంఈఓ నరసింహరాజు

సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

శింగనమల, డిసెంబర్ 12 ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎంఈఓ నరసింహరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 స్పెషల్ క్యాంప్ ముగింపు సమావేశానికి ఎంఈఓ నరసింహరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుక్కరాయ సముద్రం మండలం రోటరీ పురం గ్రామంలోగల శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్) విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవల్లో భాగంగా ఈ నెల 6వ తేది నుంచి శుక్రవారం వరకు జరిగిన స్పెషల్ క్యాంపులో పాల్గొని విజయవంతంగా ముగించారన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా 6వ తేది నిరుద్యోగం, అక్షరాస్యతపై సర్వే, 7వ తేది స్వచ్ఛభారత్, 8వ తేది యోగ, మెడిటేషన్‌పై అవగాహన కార్యక్రమం, 9వ తేది డిజిటల్ లావాదేవీలపై అవగాహన, 10వ తేది స్వయం ఉపాధి పథకాలపై అవగాహన, 11వ తేది వర్షపు నీటిని సేకరించడంపై అవగాహన, 12వ తేది ప్లాస్టిక్ ని ర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించిన ట్లు తెలి పారు. జిల్లా చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ 1098 సి.కృష్ణమా చారి మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు పె ంపొం దించుకోవచ్చ ని తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాల సిఎస్‌సి విభాగాల అధిపతి డా.పి.వీరప్రకాష్, రూ టీసెట్ ఇన్‌చార్జ్ ఎ.నాగేంద్ర, ఆంజినేయరెడ్డి, గ్రామ సర్పంచు రమేష్, ప్రధా నోపాధ్యాయుడు సూర్యనారాయణ, వెంకట ప్రభాకర్‌రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ రాధిక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత చిన్న పుల్లయ్య, కళాశాల ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

రాచాన పల్లి పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తా ఇన్చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన సర్దార్ వలి

బాధ్యతలు స్వీకరిస్తున్న సర్దార్ వలి.

అనంతపురం రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు సల హాలను పాటిస్తూసర్పంచ్, ఎంపి టిసిలు, టిడిపి, వైసిపి నాయకులు, సచివాలయసిబ్బంది, వంచాయితీకార్మికులను సమన్వ యం చేసుకుని పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తా నని ఇన్చార్జ్ పంచాయితీ కార్యదర్శి సర్దార్ వలి తెలిపారు. రాచా నపల్లి పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న మహమ్మద్ రఫీ పదవి ఉన్నత పొంది బదిలీ కావడంతో ఆ పంచాయితీకి ఇన్చార్జ్ కార్యదర్శిగా పి.సర్దార్ వలి ని ఎంపిడిఓ దివాకర్ నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన ఉత్తర్వుల మేరకు గురువారం పి.సర్దార్ వలి ఇన్చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పి.సర్దార్ వలికి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్దార్ వలి మాట్లాడుతూ రాచా నపల్లి పంచాయితీని ఎమ్మెల్యే పరిటాల సునీ త సూచనలు సలహాలను పాటిస్తూ గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు, టిడిపి, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది. పంచాయితీ కార్మికులను సమన్వయం చేసుకుని పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తానన్ని తెలియజే శారు. అదేవిధంగా గ్రామంలో ఎక్కడే గాని చెత్త నిలువ ఉండకు ండా ప్రతిరో జు గ్రామంలో నివసించే ప్రజల ఇంటి వద్దకు వెళ్లి వారి నుంచి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా ఉంచా లని పంచాయతీ కార్మికులకు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యా దవ్, కార్యదర్శి సర్దార్ వలి తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి వెళ్లి గ్రామ ప్రజల నుంచి సేకరించిన తడి పొడి చెత్తను ఏ విధంగా నిలువ ఉంచుతున్నారని దానిపై పంచాయతీ కార్మికులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పంచాయతీని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులదే కీలకపాత్ర - గ్రామ సర్పంచ్,ఇన్చార్జ్ కార్యదర్శి

సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచా నపల్లి పంచాయతీ ని పరి శుభ్రంగా ఉంచడంలో కార్మికు లదే కీలకపాత్రని పంచాయతీలో సర్వేలు ఎటువంటి పెండింగ్ లేకుండా సకాలంలో సచివాలయ ఉద్యోగులు పూర్తిచేయాలని, అదేవిధంగా పంచాయతీలో ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్మికులకు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, ఇన్చార్జ్ పంచాయితీ కార్యదర్శి సర్దార్ వలి తెలిపారు. రాచా నపల్లి పంచాయితీ ఇన్చార్జ్ కార్యదర్శిగా పి.సర్దార్ వలి ని ఎంపిడిఓ దివాకర్ నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన ఉత్తర్వుల మేరకు గురు వారం పి.సర్దార్ వలి ఇన్చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారు సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులతో సమావేశమై గ్రామం లో ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు ఏవే గాని పెండింగ్ ఉండకుండా సకాలంలో పూర్తిచేయాలని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. అదేవి ధంగా గ్రామంలో ఎక్కడే గాని చెత్త నిలువ ఉండకుండా ప్రతిరోజు గ్రామం లో నివసించే ప్రజల ఇంటి వద్దకు వెళ్లి వారి నుంచి తడిపొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా ఉంచాలని పంచాయతీ కార్మికులకు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్, కార్యదర్శి సర్దార్ వలి తెలిపారు. అనంతరం ఆయన గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి వెళ్లి గ్రామ ప్రజల నుంచి సేకరించిన తడి పొడి చెత్తను ఏ విధంగా నిలువ ఉంచుతున్నారని దానిపై పంచాయతీ కార్మికులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బి పి ఎస్, ఎల్ఆర్ఎస్ ల పై వివరాలు సేకరించి నివేదిక అందించాలి

పంచాయతీ కార్యదర్శులకు తెలిపిన ఎంపీడీవో,డిప్యూటీ ఎంపీడీవో

పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురము రూరల్ మండల గ్రామ పంచాయతీ లో ని బిపి ఎస్, ఎల్ఆర్ఎస్ ల పై వివరాలు సేకరించి ఆ నివేదికలను అందించి వీటి గురిం చి ప్రజలకు అవగాహన పంచాయతీ కార్యదర్శులకు పరిషత్ అభివృద్ధి అధికారి పి.దివాకర్, డిప్యూటీ ఎంపిడిఓ,వెంకట నాయుడు తెలియజేశారు. గురువారం కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో బిపి ఎస్, ఎల్లారసులపై వారు సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు రూరల్ మండలంలోని గ్రామాలలో ని బిపి ఎస్, ఎల్ఆర్ఎస్ ల పై కార్యద ర్శులు దృష్టి పెట్టి వాటి వివరాలను సేకరించి ఆ నివేదికలను సకాలంలో అందించాలన్నారు. మండలములోని రాజీవ్ కాలనీమరియు ఎ.నారాయణ పురం గ్రామ పంచాయితీ నందలి నిర్మాణం లో ఉన్న బహుళ అంతస్తు భవనములు మరియు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణము పూర్తి చేసుకున్న భవనము లు తనిఖీ చేసి ప్రస్తుతము అమలు లో ఉన్న బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్,బి. పి.ఎస్ మరియు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్,ఎల్. ఆర్.ఎస్,గురించి అవగాహన కల్పించడం జరిగిందని ఎల్.ఆర్.ఎస్ కొరకు 23 జనవరి 2026 మరియు బి.పి.ఎస్. కొరకు 30 మార్చి 2026 చివరి తేదీ అని, చివరి తేదీ లోపు ప్రభుత్వం వారు ఇచ్చిన ఈ సదవకాశంను వినియోగించుకోవాలని లేని యడల శాఖాపరమైన చర్యలు తీసుకోబడునని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హిదయాతుల్లా, సర్దార్ వలి, నరేంద్ర, మల్లికార్జున, పవన్ కుమార్, దివాకర్,రాఘవేంద్ర రఘురాం పాల్గొన్నారు.

ప్రజా ఆస్తుల అమ్మకాన్నికి ప్రయత్నిస్తే ఊరుకోము మాజీ మంత్రి డా,, సాకే శైలజనాథ్

కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో పాల్గొన్న డా,, సాకే శైలజనాథ్

బుక్కరాయసముద్రం డిశంబర్ 12 ప్రభాతవార్త

ప్రజా ఆస్తుల అమ్మకానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తే ఊరుకోనేది లేదని మాజీ మంత్రి శింగనమల నియోజకవర్గం సమన్వ యకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు.శుక్రవారం శింగనమల నియోజకవర్గం లో కోటి సంతకాల కార్యక్రమం ఘనంగా పూర్తిచేసి నియోజకవర్గంలో మొత్తం 1,04, 034 సంతకాలను సేకరించి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపిణీచేశారు.బుక్కరాయసముద్రం వైఎస్సార్సీపీ కార్యాలయం వద్ద నుండి ఎద్దుల బండిపై వినూత్న ర్యాలీ అనంతరం బైక్ ర్యాలీగా నేతలు-శ్రేణులు జిల్లా కార్యాలయానికి చేరుకున్నారు.పార్టీ జిల్లా అధ్యక్షులు అనంతవెంకటరామిరెడ్డి కి సంతకాల పత్రాలను అందజేశారు.నియోజకవర్గం పరిశీలకులు ఎల్ఎం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డా,,సాకే శైలజనాథ్ మాట్లడుతూ ప్రజా ఆస్తులను కార్పొరేట్లకు కట్టబెట్టాలని చంద్రబాబు ప్రయత్నిస్తే వైఎస్సార్సీపీ కచ్చితంగా అడ్డుకుంటుందని తీవ్రంగా హెచ్చరించారు.మెడికల్ కళాశాలల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా హక్కుల రక్షణ కోసం ఈ సంతకాల సేకరణ చేపట్టామని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వకాలంలో నిర్మితమైన 17 మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ చేయాలన్న కూటమి ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర,ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రవేటీకరణకు పుల్ స్టాఫ్ పెట్టాలని కోరారు.సేకరించిన కోటి సంతకాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కి అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, నార్పల సత్యనారాయణరెడ్డి,వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రదానకార్యదర్శి చామలూరు రాజగోపాల్,జడ్పిటీసీ నీలం భాస్కర్, మాజీ జడ్పిటీసీ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి,సర్పంచు పార్వతి, మిద్దెకుళ్ళాయప్ప,పసులూరు బయపరెడ్డి,జడ్పి వైస్‌చైర్మన్ నాగరత్నమ్మ,బోయకొట్టాల ముసలన్న,పూల ప్రసాద్,ఎస్సీ సెల్ మండల కన్వీనర్ మారుతి.పూల నారాయణస్వామి,చికెన్ నారాయణ స్వామి,ఉట్టి కాటమయ్య,వడియంపేట అంజి,తోపాటు నియోజకవర్గంలోని 6 మండలాల నుండి వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర దిశగా అన్ని చర్యలు చేపడుతోంది

పారిశుధ్య కార్మికులు, సూపర్వైజర్లు తమ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి.. ప్రజలకు మంచి సేవలు అందించాలి.. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్..

అనంతపురము, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పారిశుధ్య కార్మికులు, సూపర్వైజర్లు తమ విధుల పట్ల అవగాహన కలిగి ప్రజలకు అవగాహన కల్పించి సేవలు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర దిశగా అన్ని చర్యలు చేపడుతోందని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురము నగర పాలక సంస్థ కౌన్సిల్ హాల్ సమావేశ మందిరం నందు శానిటరీ అధికారులు, శానిటరీ సూపర్వైజర్స్, మునిసిపల్ అధికారులు తదితరులతో పారిశుధ్య అంశాలపై స్వచ్ఛంధ్ర చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్ష అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆహ్వానం మేరకు అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్నటువంటి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియని పరిశీలించి సమీక్షించడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా అనంతపురం పట్టణాన్ని పట్టి పీడిస్తున్నటువంటి అతి పెద్ద సమస్య డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని గత ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , అర్బన్ శాసన సభ్యులు ఏదైతే హామీ ఇచ్చారో ఆ హామీని నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ఉద్యమానికి వారే సారథ్యం వహిస్తూ.. స్వచ్ఛాంధ్రకు ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా మారి రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛతకు సంబంధించినటువంటి అన్ని కార్యక్రమాల్ని కూడా ముందుండి నడిపిస్తూ ఉన్నారన్నారు. వారి యొక్క దిశానిర్దేశం మేరకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేసి మున్సిపల్ మంత్రినారాయణ సహకారంతో వాటన్నిటిని కూడా అమలు పరుస్తూ ఉన్నామన్నారు. నేడు అనంతపురంలో ఉన్నటువంటి డంప్ యార్డ్‌లో ఉన్న చెత్త, గత ప్రభుత్వం చెత్త మీద పన్నేసినటువంటి ప్రభుత్వమనీ, 20192024 మధ్య రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 85 లక్షల టన్నుల పైబడి చెత్తని ఎక్కడకక్కడే వదిలేసినటువంటి పరిస్థితి ఉందన్నారు.అనంతపురం కార్పొరేషన్ పరిధిలో కూడా దాదాపు 5 లక్షల టన్నుల చెత్త క్లియర్ చేయకుండా వదిలేస్తే, రెండు ఫేజెస్ గా దాదాపు 3 లక్షల 30 వేల టన్నులు ఒక ఫేజ్, మిగతా 1 లక్ష 70 వేల టన్నులు సెకండ్ ఫేజ్ లో ఈ పనులను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో వేస్ట్ ప్రాసెసింగ్ పేరుతో ఎక్కడా పనులు చేయకుండా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడి నిధులు గోల్మాల్ చేస్తే, వాటిపైన ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వైరీకి ఆదేశించడం జరిగిందని అన్నారు. నివేదికలు కూడా సిద్ధమవుతూ ఉన్నాయని తెలిపారు. నేడు చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వంలో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. శాసన సభ్యులు, తాను కలిసి అనంతపురము డంపింగ్ యార్డ్‌ని పరిశీలించి వచ్చామని, అక్కడ వర్క్ ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ జిగ్మా సంస్థకు కూడా గట్టిగా చెప్పడం జరిగిందన్నారు. వేస్ట్ ప్రాసెసింగ్ అండ్ డిస్పోజల్ రెండు కూడా ఇంకా వేగం పెంచాలని, ఈ నెలాఖరికి దాదాపు 1 లక్ష టన్నుల వేస్ట్ ను ప్రాసెసింగ్ ప్లస్ డిస్పోజల్ రెండూ కూడా పూర్తి కావాలని, మిగతా చెత్తకు సంబంధించి కూడా జనవరి నెలాఖరికి పూర్తిగా వాటన్నిటిని కూడా క్లియర్ చేయాలని టైమ్‌లైన్ నిర్దేశించి పనుల పూర్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అతి త్వరలోనే డంపింగ్ యార్డు నందలి చెత్త మొత్తం లేకుండా చేసి డంపింగ్ యార్డ్‌లో ఒక అద్భుతమైన పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నామని పేర్కొన్నారు. అదే విధంగా అనంతపురం కార్పొరేషన్‌కి 62 ఎలక్ట్రిక్ వాహనాల్ని అనగా 1 టన్ పేలోడ్ ఉన్నటువంటి 62 ఎలక్ట్రిక్ వాహనా లను కార్పొరేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రతి వార్డులో డోర్ టు డోర్ కలెక్షన్ వ్యవస్థను మెరుగుపరచడానికి అనంతపురం కార్పొరేషన్‌కి అతి త్వరలో రాబోతున్నాయన్నారు. ఇప్పటివరకు ట్రాక్టర్లు పెట్టి చెత్తను తరలిస్తున్నటువంటి విధానానికి పూర్తిగా స్వస్తి పలికి, ఎలక్ట్రిక్ వాహనాలతో ఇంకా మెరుగ్గా వేస్ట్ కలెక్షన్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ చేయబోతున్నామని అన్నారు. అదే విధంగా కాంపాక్టర్స్ కూడా కొనుగోలుకు సంబంధించి 50 శాతం గ్రాంటుగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులు ఇవ్వబోతోందని, కేవలం 50 శాతం మాత్రమే కార్పొరేషన్ వారు పెట్టుకునే విధంగా కూడా ఒక స్కీమ్ స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్నామని, సద్వినియో

04ATP12_04ATP12.qxd 12-12-2025 PM 11:23 Page 1

కాలపరిమితి దాటిన రాగిపిండి నిల్వ పట్ల ఆగ్రహం

- భోజన పథకం నిర్వహణ పట్ల అసంతృప్తి - బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించిన రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలదేవి

డేట్ ఎక్స్పైర్ అయిన రాగిపిండి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దృశ్యం

బియ్యం నాణ్యతను, నిల్వలను పరిశీలిస్తున్న దృశ్యం

విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు పట్ల రాష్ట్ర ఆహార కమీషన్ సభ్యురాలు గంజి మాలదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె పట్టణ గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జెడ్పి బాలికల హైస్కూల్‌లో కాల పరిమితి దాటిన రాగిపిండిని నిల్వ ఉంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని విద్యార్థులకు ఉపయోగిస్తే వారి ఆరోగ్య బాధ్యత ఎవరు ఇస్తారని ఆమె హెచ్ఎం సుంకన్నను ప్రశ్నించారు. వెంటనే ఆ పిండిని పారవేయాలని ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు అందాల్సిన కోడిగుడ్లు నిల్వ లేకపోవడంతో పంపిణీదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బియ్యం నిల్వలను తనిఖీ చేశారు. తదుపరి విద్యార్థులతో ఆమె సమావేశమయ్యారు. ప్రభుత్వం పౌష్టికాహారమైన బియ్యాన్ని విద్యార్థుల సౌకర్యార్థం పంపిణీ చేస్తోందని, దానిని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలన్నారు. విద్యార్థులు కొంతమంది క్యారీలు తెచ్చుకోవడంతో ఆమె వారిని మందలించారు. అనంతరం ఆమె రజాపురంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న భోజనం సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న స్టోర్ రూములను తనిఖీ చేశారు. ప్రభుత్వం నూతన విద్యా విధానంతో పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో అందడం లేదని ఆమె తీవ్రంగా అసహనం వ్యక్తంచేశారు. విద్యార్థుల సంక్షేమం అభివృద్ధి దృష్ట్యా ఉపాధ్యాయులు అంకితభావంతో తమ విధులను నిర్వహించాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె ప్రాచీన నేపథ్యం కలిగిన గుత్తి కోటను సందర్శించారు. ఆంగ్లేయుల సమాధుల ప్రాంగణంలో దత్త మండలాల కలెక్టర్ సర్ థామస్ మన్రో సమాధికి ఘనంగా నివాళుల ర్పించారు. కోట ప్రాశస్తం గురించి గుత్తి కోట సంరక్షణ సమితి కన్వీనర్ విజ యభాస్కర్‌చౌదరి ఆమెకు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తూనిక కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ శంకర్, డిసిఓ జయలక్ష్మి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి రంగమ్మ, ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీనివాసులు, తహశీల్దార్ పుణ్యవతి, డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, పౌరసరఫరాలశాఖ, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- జల్లిపల్లివద్ద పీఏబీఆర్ కుడి కాలువ గండి పూడ్చివేతను వేగవంతం చేయాలి

- విలేఖరుల సమవేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి

వై.మధుసూదన్‌రెడ్డి

ఉరవకొండ, డిసెంబరు 12 ప్రభాతవార్త

రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి మద్దతు ధరతో పంటలను ప్రభుత్వమే కొనగోలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. వై.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు లక్ష రూపాయలు అప్పులు చేసి పంటలను పండిస్తే వాటికి గిట్టుబాటు ధర లభించడంలేదన్నారు. జిల్లాలో అరటి, మొక్కజొన్న, కంది తదితర పంటలు పండించిన రైతులు అష్టకష్టాలు పడుతున్నారని అయినా ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. అనేక మంది రైతులు ఇటీవలి కాలంలో అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలన్నారు. ఆలస్యం చేయకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా పంట కొనగోళ్లను చేపట్టాలన్నారు. అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని వివిధ కారణాలతో కోత విధించడం తగదన్నారు. కూడేరు మండలం జల్లిపల్లి గ్రామంవద్ద గండి పడిన పీఏబీఆర్ కుడి కాలువ మరమ్మతులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మరొకమారు ఇలాంటి గండ్లు పడకుండా కాలువను అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. గండిపడటంతో పంట నీట మునిగి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీ నాయకులు సోనియా శీనా, బ్యాళ్ళ శివప్రసాద్, అబ్బాస్ రహిమాన్, శ్రీనివాసులు, రమేష్, షోకత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వనికి చెడ్డపేరు తెచ్చే విధంగా అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదు -ఎమ్మెల్యే రాజు

అధికారుల పనితీరు మారకుంటే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది...ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ డిసెంబర్ 12 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వానికి అధికారులు చెడ్డ పేరు తెస్తే సహించే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. నియోజకవర్గంలో కేజీబీవీ, ఎంజె పి గురుకుల పాఠశాలలో, అధికారులకు ఒకటికి రెండు మార్లు చెప్పిన అధికారులు పనితీరు మారుకుంటే ఇకమీద కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు ఘాటుగా హెచ్చరించారు. శుక్రవారం మడకశిర పట్టణంలోని క్యాంపు కార్యాలయం నందు మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, బిసి వెల్ఫేర్, ఎస్.సి వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్లతో సమీక్షా సమావేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ: 250 మంది విద్యార్థులు కేజీబీవీ స్కూళ్లలో ఉంటే 25 బాత్రూంలు ఉన్న అందులో రెండు బాత్రూములు బాగుంటే ఒకదానికి వాకిలి కూడా లేదు ఇంత అజాగ్రత్తగా మీరు పిల్లలను చూసుకుంటున్నారా, నియోజకవర్గంలో ఉన్న కొన్ని గురుకుల, కస్తూరిబాయి, హాస్టల్లో పర్యటించి లోపాలను గుర్తించి సూచించిన మీరు మారకుండా వ్యవహరిస్తే విద్యార్థులు ఏ విధంగా నివసిస్తారు, గుడిబండ కేజీబీవీ పాఠశాలలో ఇంకా కొన్ని మార్పులు రావాల్సి ఉందని ఎస్ఓకు తెలిపారు. ఏ విధంగా చదువులు నేర్చుకుంటారు మీ పిల్లలతో సమానంగా చూసుకో వాలి కదా మీరు కూడా మహిళలే కదా ఆ మాత్రం బాధ్యతగా వ్యవహరిం చకపోతే ఏలా అని నిలదీశారు. ప్రభుత్వ పాఠశాల లో హాస్టల్లో విద్యార్థులు ఎలా ఉంటారు. కొంతమంది అజాగ్రత్త గా వ్యవ హరించడం వల్ల కుళ్ళిపోయిన కూరగాయలు వంటకు ఉపయో గించడం వల్ల అవి తిన్న పిల్లల ఆరోగ్య పరిస్థితి ఏం కావాలి ఒక్కసారైనా గమని ంచారా మీరు. మీ పై అధికారులు వచ్చిన రిపోర్టు రాసిన మాలాంటి వాళ్లు వచ్చిన మీరు మారకపోతే ఏ వ్యవస్థకు మీరు బాధ్యతగా పనిచేస్తారు, విద్యార్థుల తల్లిదండ్రులు మిమ్ములను నమ్మి కద హాస్టల్లో వదిలి వెళ్లడం జరిగింది, ప్రభుత్వం అన్ని విధాలుగా వసతులు కల్పించిన మీరు విద్యార్థులకు వసతులు కల్పించడంలో విఫలమవుతున్నారని తెలి పారు. ఇప్పటికైనా అధికారుల పనితీరు మార్చుకోవాలని ఆయన పేర్కొ న్నారు. నేను ఎప్పుడు ఏ స్కూల్ పరిశీలించడానికి వస్తాను అని ఎమ్మెల్యే అన్నారు. ఎంఈఓలు వారంలో ఒక్కరోజైనా పాఠశాలలకు వెళ్ళి ఉపాధ్యాయుల పనితీరును రిపోర్ట్ చేసి మాకు అందించాలని తెలిపారు.

జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికైన ఎస్.అమృత, సి.అంజలి

- ఫుట్‌బాల్, సెపక్ తక్రా పోటీల్లో పాల్గొననున్న విద్యార్థినులు

ఎస్.అమృత సి.అంజలి

ఉరవకొండ, డిసెంబరు 12 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఎస్.అమృత, సి.అంజలి ఫుట్‌బాల్, సెపక్‌తక్రా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, వ్యాయాయ ఉపాధ్యాయులు మారుతి, రాఘవేంద్ర శుక్రవారం తెలిపారు. చిత్తూరు జిల్లా మదనపల్లిలో జరిగిన అండర్-14 ఫుట్‌బాటల్ పోటీల్లో 8వ తరగతి చదువుతున్న ఎస్.అమృత పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అత్యధిక గోల్స్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఆమె ఈనెల 16వ తేదీ నుండి ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరుగనున్న జాతీయస్థాయి అండర్-14 ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఉరవకొండ పట్టణంలోని జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించినటువంటి సెపక్‌తక్రా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న 8వ తరగతి విద్యార్థిని సి.అంజలి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాజస్థాన్ రాష్ట్రంలోని జోద్‌పూర్‌లో జనవరిలో జరిగే జాతీయస్థాయి అండర్-14 పోటీల్లో పాల్గొంటోందన్నారు. ఈ ఏడాది రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో 32 మంది, అసోసియేషన్ టోర్నమెంటుల్లో 79 మంది విద్యార్థులు పాల్గొనగా 27 మందికి రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించారని వివరిస్తూ వారిని అభినందించారు.

వాజ్ పేయ్ హాయంలోనే గ్రామీణ, జాతీయ రహదారుల నిర్మాణం

: ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

వాజ్పాయ్ విగ్రహ విష్కరణ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, డిసెంబర్ 12 ప్రభాతవార్త :

అటల్ బీహారి వాజ్ పేయ్ ప్రధానమంత్రిగా ఉన్న రోజుల్లోనే గ్రామీణ, జాతీయ రహదారుల నిర్మాణం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారత్యంలో పెద్ద ఎత్తున నిర్మించారని అంతటి గొప్ప వ్యక్తి అటల్ బీహారి వాజ్ పేయ్ శత జయంతి ఈ నెల 25న జరుపు కోవడం దేశానికి గర్వకారణమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని గుత్తి రోడ్డులో భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయ్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం గొప్ప అదృష్టమని అన్నారు. అటల్ మోదీ సుపరిపాలన యాత్ర (అటల్ ఆశయం మోదీతో సుసాధ్యం) కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలో నిర్వహించిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, పభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బిజెపి నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేష్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొన్నారు.

పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఆరవ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ యోగాసనా చాంపియన్‌షిప్ 2025-26 ఘన ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి) అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యోగాసనం కేవలం వ్యాయామం కాదు ఇది జీవన విధానం. ఒత్తిడిని తగ్గించే శక్తి, చదువుపై ఏకాగ్రత, ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిత్వ అభివృద్ధి.ఇవి అన్నీ యోగం వల్లే సాధ్యమవుతాయి. ఈ పోటీల ద్వారా చిన్నారుల్లో క్రమశిక్షణ , క్రీడా స్ఫూర్తి పెరుగుతాయి" అని వివరించారు. యోగాసనా స్పోర్ట్స్ భారత్ అబ్జర్వర్ నంద కృపాకర్ తన ప్రసంగంలో ప్రతి విద్యా సంస్థ యోగాసనా స్పోర్ట్స్ ఎంతో అవసరం అన్నారు. యోగాసన స్పోర్ట్స్‌లో రాణించిన వారికి భారత ప్రభుత్వం సీకేటగిరి ఉద్యోగాల్లోనూ ఉన్నత విద్యలోను తగిన అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. ఏ క్రీడలో రాణించాలన్న యోగాసన ఎంతో అవసరం అని ఆయన నొక్కి చెప్పారు..ఈ కార్యక్రమంలో షాప్ అబ్జర్వర్ నాగేంద్ర , మీనాక్షి పౌండేషన్ చైర్మన్ రమణ, తేజ ఇనిస్టిట్యూట్ నుంచి ఆదర్శ్ , ఏం .జీ.మొబైల్స్ డైరెక్టర్ డాక్టర్ సోమనాథ , యోగాసన భారత్ పరిశీలకుడు నంద కృపాకర్, జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ మారుతీ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దివాకర్ , ట్రెజరర్ అంజనేయులు , వైస్ ప్రెసిడెంట్ వెంకట్ , సభ్యులు పుల్లయ్య, తారక్ గ తదితరులు పాల్గొన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీకాకుళం, తదిత రరాష్ట్రం నలుమూలల నుంచి ఎక్కువ సంఖ్యలో చిన్నారులు పాల్గొంటున్న ఈ చాంపియన్‌షిప్‌లో వివిధ యోగాసన విభాగాల్లో పోటీలు మూడు రోజుల పాటు జరుగనున్నాయి. విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్లు ,ప్రత్యేక పురస్కారాలు అందజేయబడనున్నాయి.

వచ్చే నెలాఖరు నాటికి లెగసీ వేస్ట్ బయోమైనింగ్ యాక్టివిటీని పూర్తి చేయాలి

డంపింగ్ యార్డులో మంచి పచ్చదనం ఉండాలి

రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్

డంపింగ్ యార్డ్ ను పరిశీలిస్తున్న పట్టాభిరామ్ తదితరులు

అనంతపురము, డిసెంబర్ 12 ప్రభాస్ వార్త

బయో మైనింగ్ సైట్‌లో జనవరి నెలాఖరు నాటికి లెగసీ వేస్ట్ బయోమైనింగ్ యాక్టివిటీని పూర్తి చేయాలనీ, డంపింగ్ యార్డు స్థానే మంచి పచ్చదనం ఉండేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు నందు ఉన్న బయోమైనింగ్ సైట్ ను రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్, స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, మున్సిపల్ అధికారులు, జిగ్మ కంపెనీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ బయో మైనింగ్ సైట్ కి అర్బన్ శాసన సభ్యులు వారి ఆహ్వానం మేరకు రావడం జరిగిందనీ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇక్కడ ఉన్నటువంటి లెగసీ వేస్ట్ బయోమైనింగ్ యాక్టివిటీ నిర్దేశిత పద్ధతిలో జరుగుతోందా అని పరిశీలనకు వచ్చామన్నారు. గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేసి ఎక్కడికక్కడ చెత్తని కుప్పలు కుప్పలుగా వదిలి వెళ్లిపోతే, మరి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఏర్పడినటువంటి ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతి డంపింగ్ యార్డ్‌లో ఉన్నటువంటి లక్షల టన్నుల చెత్తని క్లియర్ చేసేటటువంటి బాధ్యతను తీసుకొని కోట్లాది రూపాయలు వెచ్చించి బయోమైనింగ్ యాక్టివిటీ చేస్తున్నామని తెలిపారు. అనంతపురంలో కూడా గత ప్రభుత్వం హయాంలో దాదాపు 10 ఎకరాల్లో చెత్త కుప్పలతో నింపేసిం దన్నారు. ఈ 10 ఎకరాల్లో ఉన్నటువంటి చెత్తని మరి రెండు దశలుగా చేపట్టి మొదటి ఫేజ్లో దాదాపు 3 లక్షల 30 వేల టన్నులు, సెకండ్ ఫేజ్ లో ఇంకొక లక్ష 70 వేల టన్నులు, దాదాపు 5 లక్షల టన్నుల చెత్తని ఇక్కడి నుంచి క్లియర్ చేసే కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. ఈ అంశంపై సమీక్షిస్తూ బయోమైనింగ్ యాక్టివిటీ చేస్తున్నటువంటి జిగ్మా సంస్థను నిర్దేశిత సమయంలోపు చెత్తను క్లియర్ చేయాలని గట్టిగా హెచ్చరించారు. అనంతపురం జిల్లా ఇందులో వెనుకబడి ఉందన్నారు. ఈ లెగసీ క్లియర్ కొరకు సదరు కార్యక్రమానికి జిగ్మా కంపెనీ అనుసంధానంతో రూ.17.49 కోట్లు వ్యయంతో చేపట్టడం జరిగిందన్నారు. ఈ నెలాఖరు లోపు లక్ష టన్నులు ప్రాసెస్ చేయబడినటువంటి వేస్ట్ లెగసీ డిస్పోజల్‌ని ఈ డిసెంబర్ నెలాఖరులోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. ఈ ప్రాసెస్డ్ వేస్ట్ లో ఉన్నటువంటి ఆర్డీఎఫ్ గానీ, ఇనర్ట్స్ గానీ, సిల్ట్ గానీ ఇవన్నీ కూడా ఈ నెలాఖరులోపు డిస్పోజ్ చేయాలని గట్టిగా లక్ష్యాన్ని నిర్దేశించారు. మిగిలి ఉన్నటువంటి చెత్త ప్రాసెసింగ్ ప్రక్రియను కూడా రానున్న జనవరిలోని సంక్రాంతి నాటికి పూర్తి చేసి జనవరి నెలాఖరికి ఈ డంపింగ్ యార్డ్‌లో ఇంకా పాత చెత్త అనేది లేకుండా చేయాలని గట్టి సంకల్పంతో పనిచేస్తా ఉన్నామని, అదే దిశలో సదరు కంపెనీ ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. అదనంగా ఇంకొక ట్రామెల్ మెషిన్ కూడా ఇక్కడికి తీసుకురా వడం జరిగిందనీ, వచ్చే గురువారానికల్లా అది కూడా ప్రారంభిం చబోతున్నామని అన్నారు. ఆ విధంగా గట్టి సంకల్పంతో అనంతపురం పట్టణానికి సంబంధించి ఏదైతే గౌరవ ముఖ్యమంత్రి గారు గత ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారో ఆ హామీని ఖచ్చితంగా నెరవేర్చి ఇక్కడ ఉన్నటువంటి లెగసీ వేస్ట్ మొత్తాన్ని కూడా క్లియర్ చేసి దీనిని ఒక సుందరమైనటువంటి గ్రీన్ స్పేస్‌గా, పార్క్‌గా తయారు చేయబోతున్నామన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో మళ్ళీ చెత్త అనేది పేరుకోకుండా ఒక వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ని శాశ్వతంగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయనున్నామని అన్నారు. దానికి సంబంధించి అవసరమైన రెండు ఎకరాలు గుర్తిం చి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మాకు అప్పజెప్తామని చెప్పడం జరిగిం దన్నారు. ఆ విధంగా చెత్తకు సంబంధించి ఒక శాశ్వత పరిష్కారాన్ని అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌కు అందించబోతున్నామని తెలిపారు. నిర్దేశిత గడువులోపు సదరు జిగ్మా కంపెనీ లెగసీ వేస్ట్‌ను క్లియర్ చేయకుంటే ఏజెన్సీ మార్పునకు కూడా చర్యలు తీసుకుని టైం లైన్ లోపు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ పబ్లిక్ హెల్త్ రామ్మోహన్ రెడ్డి, ఆర్డీఎంఎ అనంతపురము నాగరాజు, ఈఈ మున్సిపల్ కార్పొరేషన్ షాకీర్, ఈఈ పబ్లిక్ హెల్త్ ఆదినారాయణ, జిగ్మా కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త:

బాల్య వివాహ రహిత జిల్లాగా శ్రీసత్యసాయి జిల్లాను తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు బాధ్యతతో, సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "మిషన్ వాత్సల్య పథకం"లో భాగంగా జిల్లాలో బాల్య వివాహ నిర్మూలనకు 100 రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహణపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు జరుగకుండా గ్రామం నుంచి వార్డు స్థాయిలోనే సకాలంలో నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల భవిష్యత్తు ప్రమాదంలో పడకుండా పాఠశాలలు, ఐసిడిఎస్ కేంద్రాలు, పోలీస్ శాఖ, గ్రామ, వార్డు సచివాలయాలు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాల నివారణలో గ్రామ, వార్డు మహిళా పోలీస్, ఆశ, అంగన్వాడీలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రమాదంలో ఉన్న బాలికలను గుర్తించి వెంటనే మహిళా శిశు సంక్షేమ శాఖకు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. బాల్య వివాహాలు, మహిళల ట్రాఫికింగ్ పై కూడా అవగాహన తీసుకెళ్లేందుకు గ్రామాల్లో సమావేశాలు, ర్యాలీలు, మానవహక్కుల దినోత్సవాలు, మహిళా దినోత్సవాల్లో ప్రత్యేక ప్రచారం చేయాలని సూచించారు. మిషన్ వాత్సల్య పథకంలో సూచించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రతి కేసును జీరో టాలరెన్స్‌తో వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాల్య వివాహం అరికట్టడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు చురుకుగా పాల్గొనాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతే కాకుండా వంద రోజులు కార్యక్రమం నందు అన్ని పాఠశాల నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని, రిలీజియస్ లీడర్లకు బాల్య వివాహాలు చేయడం నేరం అనే విషయాలను సంబంధిత పురోహితులకు, ఖాజీలకు, పాస్టర్లకు తెలియజేయాలన్నారు. ఫంక్షన్ హాల్ నందు కూడా ఇక్కడ బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం అనే నినాదంతో పోస్టర్లు వేయించాలని, కేవలం వంద రోజులు మాత్రమే కాకుండా ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బాల్య వివాహరహిత ప్రచార క్యాంపెయిన్ బ్యానర్ పై జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలాగే బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల క్యాంపెయిన్ సెల్ఫీ పాయింట్‌ను కూడా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సువర్ణ, డి.ఎస్.పి విజయకుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ అండ్ లైంగిక్ అభివృద్ధి డెవలప్మెంట్ అధికారి ఎం. మురళి కృష్ణ, ఐసిడిఎస్ పీడీ ప్రమీల రాణి, డిపిఓ సమత, డిఆర్డిఏ పిడి నరసయ్య, బీసీ, సోషల్ వెల్ఫేర్ అధికారులు రాజేంద్రరెడ్డి, రెడ్డి బాలాజీ, డీఈఓ కిష్టప్ప, డిసిహెచ్ఎస్ డాక్టర్ మధుసూదన్, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, డీసీపీవో మహేష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపండి

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

.ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే. మాజీ మంత్రి

పుట్టపర్తి టౌన్,

డిసెంబర్ 12, ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. రెవిన్యూ కు సంబంధించిన అన్నదమ్ముల మధ్య ఉన్న ఆస్తి విషయాల్లో పెద్ద మనుషుల మధ్య రాజీ మార్గమే వీటికి పరిష్కారం అన్నారు. గ్